## క్లుప్తంగా

### వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఇవ్వండి

**డిచ్‌పల్లి:** వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. మండలంలోని నడిపల్లి రైతు వేదికలో మంగళవారం ఇందూరు–డిచ్‌పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీవో) మహాజన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు చెరుకు సాగు, బెల్లం తయారీకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రాంతంలో ఏయే పంటలు పండుతాయో వాటికి అవసరమైన అన్ని రకాల ఇన్‌పుట్ సబ్సిడీని రైతులకు అందించి ప్రభుత్వం వారిని ప్రోత్సహించాలని కోరారు. చైర్మన్లు నాగయ్య, శ్రీనివాస్, డైరెక్టర్లు భూమయ్య, పెంటయ్య, పద్మ, రాజన్న, వెంకట్‌రెడ్డి, థామస్ మోడీ, రాజలింగం, అఖిల తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్‌–1 రద్దు

**తెయూ(డిచ్‌పల్లి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపు ధోరణివల్ల హైకోర్టు గ్రూపు – 1 పరీక్షను రద్దు చేసిందని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి దనవేందర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించి, బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

### పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



**డిచ్‌పల్లి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ (ఎఫ్‌పీవో) ధర్మానాయక్ అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్, నిజామాబాద్ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఖిల్లా డిచ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మానాయక్ మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించే పదార్థాల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేశారు. సాయిబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**సిరికొండ:** అంగన్‌వాడీ, ఆశ, ఎండీఎం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న ఆయా కార్మికులకు ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో మంగళవారం సంఘీభావం తెలిపారు. భోజన్న, సంతోష్, రాజన్న, లింగం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### నిందితులను కఠినంగా శిక్షించాలి



**జక్రాన్‌పల్లి:** జక్రాన్‌పల్లిలో దళిత యువతిపై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బాధితురాలికి మద్దతుగా ఎమ్మార్పీఎస్, ప్రజాపంథా, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు దేవరాం, నాగం రాజేష్, కార్తీక్, అనిల్, గంగాధర్ దళిత నాయకులు పాల్గొన్నారు.

### పౌష్టికాహార కిట్స్ పంపిణీ



**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని టీబీ సెంటర్‌లో మంగళవారం క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్స్‌ను డీఎంహెచ్‌వో సుదర్శన్ ఆధ్వర్యంలో సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సూర్య భగవాన్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సిబ్బంది రాజేంద్ర, జిల్లా టీబీ కోఆర్డినేటర్ రవిగౌడ్, లయన్స్ క్లబ్ సెక్రటరీ వివేకానంద, నరేష్, ధనుంజయ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**సాక్షి నెట్‌వర్క్:** నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు వివిధ మండలాలు, గ్రామాల్లో ఐలమ్మ విగ్రహం, చిత్రపటాలకు రజక సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే పలు గ్రామాల్లో నూతనంగా ఐలమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.




నగరంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అదనపు డీసీపీ జయరావ్, సిబ్బంది



సిరికొండ మండలం చిన్నవాల్గోట్‌లో..



ఇందల్వాయిలో రజక సంఘం ఆధ్వర్యంలో..



నగరంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



మోపాల్‌లో..



బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

# అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కృషి

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- వివిధ గ్రామాల సంఘాలకు అభివృద్ధి పనుల నిధుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/మోపాల్(నిజామాబాద్‌రూరల్):** రాష్ట్రంలోని అన్ని కులాలు, వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నగరంలోని తన నివాసంలో, రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాజిరెడ్డిగోవర్ధన్ మంగళవారం డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ఇందల్వాయి, మోపాల్ మండలాలకు చెందిన పలు కులసంఘాలు, మహిళా సంఘాలకు మంజూరైన రూ.44.50 లక్షలు నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.48కోట్లు ఎస్‌డీఎఫ్, సీడీపీ నిధులతో కమ్యూనిటీ హాల్స్, మహిళా సంఘాల భవనాలు, విద్యుత్‌స్తంభాలు, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించినట్లు తెలిపారు. అలాగే పలు గ్రామాల్లో రూ.25కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మించామన్నారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాంపూర్ గ్రామస్తులకు నిధుల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..**

డిచ్‌పల్లి మండలం గొల్లపల్లి, నిజామాబాద్ రూరల్ మండలం జలాల్‌పూర్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

## సంక్షిప్తం

**మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జన్మదిన వేడుకలు**



**తెయూ(డిచ్‌పల్లి):** తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సభ్యులు కేట్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నాయకులు శ్రీశైలం, మహేష్, అభినయ్, రాజకుమార్, రాము, సాయికుమార్, అనిల్, రమేష్, శంకర్, మల్లికార్జున్, గజేందర్ పాల్గొన్నారు.

**కొనసాగుతున్న నిరసన దీక్షలు**

**తెయూ(డిచ్‌పల్లి):** తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం 21వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కంప్యూటర్, ప్రింటర్ వితరణ**



**సిరికొండ:** మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు తాళ్లరామడుగు రామాలయం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి లాభిషెట్టి శ్రీనివాస్ గుప్తా కంప్యూటర్, జిరాక్స్ కమ్ ప్రింటర్‌ను వితరణ చేశారు. ట్రస్ట్ చైర్మన్ బచ్చు పురుషోత్తంగుప్తా, కోఆర్డినేటర్ బండారి నరేష్ తదితరులు ఉన్నారు.

**ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం**



**సిరికొండ:** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కలిగోట నితీష్ ఆర్మీకి ఎంపికయ్యాడు. ఈసందర్భంగా మంగళవారం ఆయనను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు. సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ సుమన్, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్‌రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు**

**ధర్పల్లి:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు.



**క్రీడాకారులకు అభినందన**

**నిజామాబాద్‌నాగారం:** జిల్లా అథ్లెటిక్ పోటీలలో 8 పతకాలు సాధించిన ఆక్స్‌ఫార్డ్ పాఠశాల విద్యార్థులను మంగళవారం స్కూల్ యాజమాన్యం సత్కరించారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజగౌడ్, ఉపాధ్యక్షులు కపిల్, కరస్పాండెంట్ మోహన్, పీఈటీ రంజిత్ పాల్గొన్నారు.

**భగవద్గీత పంపిణీ**

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని వినాయక్‌నగర్ పంచముఖి హనుమాన్ ఆలయం హైదవ సేనా గణేష్ మండలి వద్ద మంగళవారం భగవద్గీత పుస్తకం పంపిణీ చేశారుది. గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా జీజీ కళాశాల ప్రొఫెసర్ సేర్ల దయానంద్ భగవద్గీత పుస్తకాన్ని స్థానికుడు పోలో అర్జున్‌రెడ్డికి అందజేశారు.

**బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి**

**నిజామాబాద్‌అర్బన్:** టీచర్ల బదిలీలు, పదోన్నతులు తప్పులు లేకుండ పారదర్శకంగా నిర్వహించాలని డీటీఎఫ్ నాయకులు మంగళవారం డీఈవో దుర్గప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు రాజన్న, శంతన్ తదితరులు ఉన్నారు.

**అఖిలేష్ యాదవ్‌ను కలిసిన గోర్త రాజేందర్**

**ఖలీల్‌వాడి:** ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ మంగళవారం లక్నోలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌ను మార్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో ఆర్మూర్‌లో నిర్వహించబోయే బీసీల మహా గర్జన సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆయనను రాజేందర్ కోరారు.

**మహిళలకు రుణాలు పంపిణీ**

**ఇందల్వాయి:** మండల కేంద్రంలో మంగళవారం డీఆర్‌డీవో చందర్ నాయక్ పర్యటించి లబ్ధిదారులకు మంజూరైన బ్యాంకు రుణాలతో పాటు పలు ఎంటర్‌ప్రైజెస్ యూనిట్లను అందజేశారు. ఐకేపీ సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ సకాలంలో మహిళ సంఘాలకు రుణాలు అందేలా, వారు చెల్లించేలా చూడాలని అన్నారు. ఎంపీటీసీ దాసు, ఏపీఎమ్ సువర్ణ, వీవోఏలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామని, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విప్లవకుమారి సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 2022–23వ సంవత్సరానికి సంబంధించి వార్షిక ఆడిట్ నివేదికను ఏపీఎం మోహన్ చదివి వినిపించారు. అనంతరం మహిళల ఆర్థికాభివృద్ధికి నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం వచ్చే ఏడాదికిగాను పాత పాలకవర్గాన్నే కొనసాగిస్తున్నట్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమాఖ్య కార్యదర్శి సుశీల, కోశాధికారి రేవతి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయకార్యదర్శి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం



**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** నగర శివారులోని బోర్గాం(పి) గ్రామం 5వ డివిజన్‌లో హైమాస్ట్ లైట్లను మంగళవారం నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఈగ సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌తో పాటు ఆయా కాలనీల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం డివిజన్ వాసులు ఎమ్మెల్యే బాజిరెడ్డి, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు ఈగ నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మండ్లు, ఎర్రన్న, మహేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, దాసు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

**కమ్మర్‌పల్లి:** సత్య శోధక్ సమాజ్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీభాషిత జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సదస్సు నిర్వహించారు. నాయకులు సారా సురేష్, అశోక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం

**ఇందల్వాయి/సుభాష్ నగర్:** నిజామాబాద్‌లో జరిగే జిల్లా పదాధికారుల సమావేశానికి, జిల్లాలో మోదీ పర్యటన పనులను పరిశీలించడానికి మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో పార్టీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ స్వాగతం పలికారు. నగరంలోని బస్వాగార్డెన్‌లో అర్బన్ నియోజకవర్గ నాయకులు కిషన్ రెడ్డికి భగవద్గీతను అందజేసి, గజమాలతో సన్మానించారు. నాయకులు యెండల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, యెండల సుధాకర్, శ్రీనివాస్ శర్మ, భరత్ భూషణ్, వెంకటేష్, బద్దం కిషన్, రవి, ఎండీ రషీద్ పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ధన్‌పాల్

# గణనాథుడికి ప్రత్యేక పూజలు



తాళ్లరామడుగులో అన్నదానం నిర్వహిస్తున్న గణేశ్ మండలి నిర్వాహకులు..



మైలారంలో..

**సాక్షి నెట్‌వర్క్:** నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయా మండలాలు, గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. పలు మండలాల్లో వినాయకులను శోభాయాత్రగా తీసుకువెళ్లి, స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. నగరంలో ఈ నెల 28న వినాయక శోభాయాత్ర కోసం రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోని గణేష్ మండలి వద్ద సీపీ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు డీసీపీలు జయరామ్, గిరిరాజు, హోమ్ గార్డు ఏసీపీ అరుణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీశైలం, రిజర్వు సీఐ వెంకటప్పలనాయుడు, శ్రీపాల్, తిరుపతి, వెంకట్, శ్రీహరి, ఆర్ ఎస్సైలు, పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలోని సాక్షి కార్యాలయంలో గణేశ్ లడ్డు వేలం విజేతకు లడ్డు అందజేస్తున్న బీఎం



నగరంలో కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు..



పరేడ్ గ్రౌండ్‌లో హారతి ఇస్తున్న సీపీ సత్యనారయణ



వినాయక్‌నగర్‌లో..



బోర్గాం(పి)లో గణేశ్ శోభాయాత్రలో ఒగ్గుడోలు విన్యాసాలు

## వైభవంగా శ్రీవారి కల్యాణం

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో జెండా జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వేంకటేశ్వర స్వామికి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్, ఈవో వేణు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ డైరెక్టర్లు నర్సింగ్‌రావు, మోర సాయిలు, అర్చకులు నాగరాజా చార్యులు, అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.



జెండా బాలాజీ మందిరంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

## వృద్ధులకు వైద్య సేవలు



**నిజామాబాద్‌నాగారం:** ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా చైర్మన్ బుస్స అంజనేయులు తెలిపారు. మంగళవారం మల్లారంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవలను ప్రారంభించారు. రవి, సాయిలు, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 60,750 | వెండి (కిలో) | 76,500 |
| 22 క్యారెట్స్ | 56,010 | – నిజామాబాద్ బిజినెస్ | |

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు | డ్రెస్సిడ్ | 180 |
| | (కిలోకు) | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 750 |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | 12 | గాజరుగడ్డ | 30 | 50 |
| బెండకాయ | 20 | 40 | పచ్చిమిర్చి | 30 | 50 |
| జీరకాయ | 20 | 40 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 30 | 50 | ఆలుగడ్డ | 16 | 30 |
| బీర్నీసుకాయ | 40 | 60 | గోబిగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 25 | 50 | గోబిపువ్వు | 25 | 50 |
| వంకాయ | 40 | 60 | బీట్‌రూట్ | 35 | 60 |
| పాలకూర | 50 | 70 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 70 | 90 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 50 | 70 | గోరుచిక్కుడు | 40 | 60 |
| పుదీనా | 50 | 70 | చిక్కుడుకాయ | 60 | 90 |
| క్యాప్సికం | 25 | 50 | | | |

– సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్




**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**
- స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.10,1.20, 7.30,10.30; మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
- స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30
- స్క్రీన్-3 7/జీ బృందావన్ కాలనీ(తెలుగు) 1.20, 7.30; జవాన్(హిందీ)- 4.30; మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**
- స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
- స్క్రీన్-2 7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు) 4.00; మార్క్ ఆంటోని(తెలుగు) 7.10
- స్క్రీన్-3 నచ్చినవాడు(తెలుగు)-11.00; మట్టికథ(తెలుగు)-2.00; ది నున్-2(ఇంగ్లీష్)- 4.10; ఖుషి(తెలుగు)- 6.45; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10
- స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-1.25; అష్టదిగ్భంధనం(తెలుగు)-4.35; చీటర్(తెలుగు)-7.30

**దేవి** 7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00; మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15
**నటరాజ్** జవాన్(హిందీ)
**లలితామహల్** మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
**విజయ్** జవాన్(తెలుగు)